

3 లో..

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్లు

ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 30-1-2026 పేజీలు : 6

# మేడారం జయహో..

## గద్దెపైకి చేరిన సమ్మక్కతల్లి

- వనం వీడి జనంలోకి వనదేవత..
- చిలుకలగుట్ట వద్ద మంత్రుల ఘన స్వాగతం
- గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించిన జిల్లా ఎస్పీ

లి జయజయధ్వానాలతో మార్మోగిన అడవి..

- నిన్న పొరలమ్మ, నేడు సమ్మక్క రాక
- జనసంద్రంగా మారిన మేడారం...
- ఎత్తు బంగారం సమర్పించుకుంటున్న భక్తుల

7 లో..





మేడారం ప్రజాజ్యోతి బృందం

వనం నుంచి జనప్రవాహం దిశగా అడవి తల్లి అడుగులు వేసింది.విశ్వఅరణ్యంలో నిద్రాణమై ఉన్న విప్లవశక్తి, భక్తుల కోలాహలం మధ్య కుంకుమ భరిణి రూపంలో గద్దెపైకి వచ్చింది. గగన తలాన్ని తాకే జయజయ ధ్వానాలు ఒకవైపు..గాల్లోకి పేలిన పోలీసు తుపాకుల గౌరవ వందనం మరొకవైపు.. వెరసి మేడారం మహాజాతర పరాకాష్టకు చేరింది.కుంకుమ వర్ణమై కురిసిన సమ్మక్క తల్లి రాకతో మంచు కొండల వంటి కష్టాలు కరిగిపోతాయన్న భక్త కోటి విశ్వాసం నేడు గద్దెల సాక్షిగా సాక్షాత్కరించింది. కన్నీటి కష్టాలను తుడిచేందుకు,కన్నతల్లిలా దీవించేందుకు సారలమ్మ చెంతకు సమ్మక్క చేరిన ఈ అద్భుత ఘట్టం..యావత్ ఆసియాలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక గిరిజన ప్రతీకగా నిలిచింది.

## విద్యుత్ స్థంభాల తరలింపు

# పనులు చేపట్టండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల పురోగతిని కమిషనర్ తో కలిసి పరిశీలన

వరంగల్ సిటీ, జనవరి 29(ప్రజాజ్యోతి): విద్యుత్ స్థంభాల తరలింపు పనులు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు.

మిగతా 6లో...



# నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

### రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్లు



**పరకాల, జనవరి 29, (ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలలో గురువారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ సక్రమంగా జరుగుతోందా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినారా అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై కూడా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. **రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్లు**:రకాల మున్సిపాలిటీ ఎన్నికలలో బుధవారం ఐదుగురు నామినేషన్ దాఖలు చేసుకోగా రెండవ రోజు గురువారం 39 మంది నామినేషన్లు దాఖలు చేసుకున్నారు. శుక్రవారం బి ఆర్ ఎస్, బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుండి చైర్మన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్లు కూడా నామినేషన్లు వెయ్యనున్నారు.



# శ్రీ భద్రకాళీ అమ్మవారికి 111 కిలోల వెండి సర్వాంగ కవచం సమర్పణ



**హనుమకొండ జనవరి 29 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా వరంగల్ మహానగరంలో వేంచేసియున్న శ్రీ భద్రకాళీ అమ్మవారికి హైదరాబాదు వాసులు పుట్టంరెడ్డి వ్రతాన్రెడ్డి,వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీమతి వుట్టంరెడ్డి దీప్తిరెడ్డి భారీ విరాళం సమర్పించారు. ఈ రోజు అనగా 29-01-2026 (గురువారం) సాయంత్రం గం. 7:00లకు వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానం యాగశాలలో,21 వస్తువులతో కూడిన 111 కిలోగ్రాముల బరువు గల స్వచ్ఛమైన (999) వెండితో తయారు చేసిన సర్వాంగ కవచం, అలాగే 303 గ్రాములు 395 మిల్లీగ్రాముల బరువు గల రాళ్ళు పొదగబడిన మాంగళ్యములు గోపితాడుతో సహాఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ ద్వారా తూకం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, కటకం రాములు, మూగ శ్రీనివాసరావు, ఉపస్థిత భక్తుల సమక్షంలో దాత శ్రీమతి వుట్టంరెడ్డి దీప్తిరెడ్డి నుండి ఆలయ కార్య నిర్వహణాధికారి ఉ సహాయ కమిషనర్, వరంగల్ జోన్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ రామల సునీత ఈ విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలియజేశారు.

# అగ్రంపాడు జాతరలో కొలువు దీరిన తల్లులు

- వేలాదిగా పోటెత్తిన భక్తులు- అధికార లాంచనాల మధ్య సమ్మక్క కొలువు
- గాల్లోకి తూటా పేల్చి స్వాగతం పలికిన ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్
- నిలువెత్తు బంగారం, కనుకలు సమర్పిస్తున్న భక్తులు







**ఆత్మకూరు, జనవరి 29 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా జిల్లా ఆత్మకూరు మండలం అగరంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో సమ్మక్క తల్లిని తీసుకువచ్చి గద్దలపై కొలువు తీర్చారు. ఎటు చూసిన భక్త జన సంద్రం.. జాతరలో అతి ముఖ్యమైన గట్టం సమ్మక్క ను తీసుకు రావటంతో పూర్తి అయ్యింది. భారీ బందోబస్తూ మధ్య గురువారం సమ్మక్క తల్లిని గద్దెలపై కొలువు తీర్చారు. అధికార అంచనాల మధ్య సమ్మక్క తల్లిని గద్దలపై కొలువు తీర్చారు ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ గాల్లోకి తుపాకీ పేల్చి అమ్మవారిని తీసుకెళ్లడానికి స్వాగతం పలికారు. వేలాది మంది భక్తుల కొలహలం మధ్య అధికారులు, పోలీసులు అమ్మ వారిని తరలించారు. ఉదయం పూజారులు సమ్మక్క తల్లి గద్దెను అలంకరించి ఆడ బిడ్డలు పసుపు కుంకుమ సమర్పించి తల్లి ప్రవేశానికి సర్వం సిద్ధం చేశారు. వనం (వెదురు కర్రలను) గద్దె పై ప్రతిష్టించి గిరిజన సాంప్రదాయ పద్ధతిలో జాతరను కొనసాగించారు. సమ్మక్క రాక సందర్భంగా ముందుగా వనం (వెదురు కరళ్లను) గద్దె పై ప్రతిష్టించారు. జాతరలో వనం ( వెదురు) కు విశిష్ఠత ఉంది వనం అంటే ఆదివాసీ భాషలో అడవి అని అర్థం ఈ వనం నుండి తల్లులు గద్దెల పైకి వస్తారు కాబట్టి ముందుగా ఏపుగా ఎరిగిన వెదురు కార్లను ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి సమ్మక్క గడ్డెవద్దకు తీసుకు వచ్చి గద్దె పై ప్రతిష్టించారు. వనం (వెదురు) తీసుకు వచ్చిన తరువాత సమ్మక్క ను తీసుకువచ్చారు. సమ్మక్క సారలమ్మ ఇద్దరు గద్దెలపైకి రావటంతో మొక్కులు చెల్లించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో భారులు తీరారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# బిఆర్ఎస్ టు కాంగ్రెస్

### పరకాలలో మారుతున్న రాజకీయ సమీకరణాలు



**పరకాల, జనవరి 29, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణం 9వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు గురువారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరకాల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బాసాని దయాకర్తో పాటు క్యాతం సమ్మయ్య, అడికిచర్ల పరమేష్, సాంబయ్య, మహేందర్ రెడ్డి, హసీమియా, 5వ వార్డుకు చెందిన పంచగిరి శ్యామ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నూతనంగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్లో చేరుతున్నారని ఆయన తెలిపారు. రానున్న పరకాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొజ్జం రమేష్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కందకట్ల నరహరి, వార్డు అధ్యక్షుడు దార్న వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండుకు వెళ్లకుండా నడిరోడ్డు మీద దింపి వెళ్ళిపోతున్న కరీంనగర్ టు డిపో ఆర్టీసీ బస్సు




**ఎల్కతుర్తి జనవరి 29 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మూడు జిల్లాలకు ముఖద్వారంగా ఉండే ఎల్కతుర్తి బస్టాండుకు వెళ్లకుండా నడిరోడ్డు మీద దింపి వెళుతున్న కరీంనగర్ టు డిపో ఆర్టీసీ బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు మేడారం జాతర సందర్భంగా హనుమకొండ నుండి కరీంనగర్ కు వెళ్లే బస్సులు ఎల్కతుర్తి బస్టాండ్ లోపలికి రాకుండా నడిరోడ్డు మీద ప్రయాణికులను దింపి వెళ్తున్నారు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో అన్ని డిపో బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్లే విధంగా మంత్రి ఆదేశాల మేరకు హనుమకొండ డిపో సిద్దిపేట డిపో బస్సులు కరీంనగర్ డిపో బస్సులు రాంగ్ రూట్లో వెళ్తున్నారు కనీసం బాధ్యత రూల్స్ పాటించడం లేదు బస్సులు ఎదురు ఎదురుగా వచ్చి ఢీ కొట్టుకోవడం జరుగుతుంది ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అన్ని డిపో బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్లే విధంగా ఈ అంశాన్ని అన్ని విధాల తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

# నేడు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29 ( ప్రజాజ్యోతి) :** మేడారం మహా జాతర సందర్భంగా నేడు శుక్రవారం జనగామ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ స్థానిక సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14వ తేదీ (రెండవ శనివారం) ను పనిదినంగా పరిగణించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# వనం వీడి జనంలోకి మేడారం ప్రజాజ్యోతి బృందం



కోట్లాదిమంది భక్తుల కొంగు బంగారంగా పేరుగాంచిన తెలంగాణలోని కుంభమేళా శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల మహాజాతర బుధవారం ప్రారంభమైంది.గురువారం సమ్మక్క తల్లి చిలుకలగట్టు నుండి కుంకుమ భరణి రూపంలో సమ్మక్కతల్లి వనం వీడి జనంలోకి వచ్చింది. కోట్లాదిమంది భక్తులకు సమ్మక్కతల్లి అమ్మవారు దర్శనం గొప్ప సౌభాగ్యం.ప్రతి రెండేళ్లకోసారి జరిగే మాఘ శుద్ధ పౌర్ణమి గురువారం నాడు సమ్మక్కతల్లి ప్రతి రూపంగా భావించే కుంకుమ భరణిని కోయ పూజారులు కిందికి తీసుకువస్తారు.ఈ సందర్భంలో వందలాది మంది వరం పట్టి అమ్మ ఆశీస్సుల కోసం ఎదురు చూస్తూ ఉంటారు.ఈ 2026 మహాజాతర సందర్భంగా ప్రభుత్వం భారీ ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా గురువారం సాయంత్రం సమ్మక్కతల్లి చిలకలగుట్ట నుండి గద్దెలపైకి వచ్చింది. సమ్మక్కతల్లిరాక సందర్భంగా గౌరవార్థం ములుగు జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్,ఇతర ట్రైని ఐపీఎస్ అధికారులు గాల్లోకి కాల్పులు జరిపి సమ్మక్కతల్లికి ఆహ్వానం పలికారు.జాతరకు భారీ స్థాయిలో భక్తులు చేరుకుంటారు.అమ్మలకు మొక్కులు సమర్పించేందుకు కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తూ ఉన్నారు.

# పరకాల మున్సిపల్ ఎన్నికల ఫామ్-ఎ కలెక్టర్‌కు అందజేత

**హన్మకొండ జిల్లా ప్రతినిధి,జనవరి 29, (ప్రజా జ్యోతి):**పరకాల మున్సిపాలిటీ వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఫామ్--బి నోటీసులు జారీ చేసే అధికార ప్రతినిధిగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ కు అధికారికంగా సమాచారం అందజేశారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలసి సంబంధిత నియామక వివరాలను సమర్పించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.



# రైతులు వ్యవసాయ యాంత్రాల కొనుగోలు పై 40శాతం నుండి 50శాతం వరకు సబ్సిడీ

### అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29 ( ప్రజాజ్యోతి) :** రైతులకు ప్రభుత్వం వ్యవసాయ యంత్రాల కొనుగోలు పై 40శాతం నుండి 50శాతం వరకు సబ్సిడీని అందిస్తుందని, అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలో గల వ్యవసాయ శాఖ అధికారులు మరియు డి.ఆర్.డి.ఓ, ఏ.పి.ఎం లతో జిల్లా కలెక్టర్ఆన్లైన్ మీటింగ్ నిర్వహించారు. ఎస్.ఎం.ఏ.ఎం పథకంలో భాగంగా జనగాం జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను వానాకాలంలో 2.73 కోట్ల బడ్జెట్ కేటాయించినారని, ఈ పథకంలోబ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీ వీల్స్, కలుపు తీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు. రైతులకు నచ్చిన పరికరాన్ని పరికరాన్ని ఎన్నుకొని సంబంధిత కంపెనీలకు రాయితీ పోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుందని. సంబంధిత వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కు దరఖాస్తులు ఇచ్చిన యెడల లక్ష లోపు ధర ఉన్న పరికరాలను మండల కమిటీ, లక్ష కన్నా ఎక్కువ విలువ గల పరికరాలను జిల్లా కమిటీ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికి పథకం అమలు లో పెద్దగా



పురోగతి లేనందున, వ్యవసాయ అధికారులు మండలాల్లో ఉన్న ఇతర శాఖల అధికారుల సమన్వయంతో వెంటనే తగు చర్యలు చేపట్టి గ్రామాల్లో అవగాహన కల్పించి రైతులకు లబ్ది చేరేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం వ్యవసాయ యాంత్రీకణను ప్రోత్సహించడం, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పనులు పూర్తి చేసుకుని ఉత్పాదకతను పెంచితే, రైతులు ఆర్ధిక అభివృద్ధి చెందుతారని అన్నారు. సన్న, చిన్నకారు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం, సాధారణ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా ముఖ్యంగా చిన్న రైతులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయంలో మంచి లాభాలను పొందవచ్చని అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు వ్యవసాయ యాంత్రిక పరికరాలను కొనుగోలు చేసి ఆర్థికంగా లబ్ది పొందాలని కలెక్టర్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు సజావుగా నామినేషన్ల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29 ( ప్రజాజ్యోతి ) :** జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా జరుపుటకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అభ్యర్థుల దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను, సంబంధిత రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్లు సమర్పించే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే నామినేషన్ పత్రాలకు. జతచేవల్సిన దృవపత్రాలు సరిగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో జాగ్రత్తగా వ్యవహరించాలని, పలు సలహాలు, సూచనలు చేస్తూ అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మున్సిపల్ ఎన్నికలు జరుపుటకు ఈ నెల 27వ తేదిన నోటిఫికేషన్ జారీ చేసిందని గుర్తుచేస్తూ, జనగామ జిల్లాలో జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులు, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలో 18 వార్డులు మొత్తం 48 వార్డులకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తదనుగుణంగా ఎన్నికలు నిర్వహించుటకు ఈ నెల 28, 29, 30వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అభ్యర్దులు నామినేషన్లు దాఖలు చేయుటకు చివరి తేది అని అన్నారు. నామినేషన్ వేయాలనుకునే



అభ్యర్దులు చివరి రోజున హడావుడితో ఇబ్బందులు పడకుండా ముందుగా నామినేషన్లు దాఖలు చేయుటకు వీలుకల్పించుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులకు ఎమైనా సమస్యలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. రోజువారిగా దాఖలు అయిన నామినేషన్ల వివరాలను టి-పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణలో జరుపుటకు రిటర్నింగ్ అధికారులను, నోడల్ అధికారులను, ఫ్లయింగ్ స్క్వాడ్ , ఇతర బృందాలను ఇప్పటికే నిమించామని, సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సినల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్ అంగోతి అరుణ

**వర్ధన్నపేట జనవరి 29, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ముఖ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ అంగోతి అరుణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో అంగోతి అరుణ బీఆర్ఎస్ కండువా కప్పుకొని



అధికారికంగా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంగోతి అరుణ చేరికతో వర్ధన్నపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 28:**
కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ)లో గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డైరీ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై, సంఘం రూపొందించిన 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ, ఉద్యోగులంతా ఐక్యతతో పనిచేస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా కాకతీయ గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరగాని శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏఈ బండారి రాజశేఖర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు ఎస్ఈ ఎం. వెంకటేశ్వరరావు గౌడ్, గౌరవ సలహాదారు డీఈ యార్లగడ్డ రవి గౌడ్, జీజీఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానందం గౌడ్, ట్రెజరర్ నూనె ముంతల వెంకటేశ్వర్లు గౌడ్, ముఖ్య సలహాదారు బుర్ర కుమారస్వామి గౌడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల కృష్ణమూర్తి గౌడ్‌తో పాటు మామిండ్ల మమత గౌడ్, పర్కాల శ్రద్ధానంద్ గౌడ్, తీగల అశోక్ కుమార్ గౌడ్, తోట సురేష్ గౌడ్, నాగరాజు గౌడ్, రవీందర్ గౌడ్, సత్యం గౌడ్, జైపాల్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, శ్వేత గౌడ్, వేదవతి గౌడ్, మాధవి గౌడ్, కవిత గౌడ్, రమ గౌడ్, భాస్కర్ గౌడ్, తిరుపతి గౌడ్, రాజశేఖర్ గౌడ్, ధనంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి

**కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు -నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య**

**గాంధీ నగర్ ఎం జె పి లో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి బహుకరణ**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 28 :**
పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య అన్నారు. గురువారం సాయి చైతన్య జన్మదిన పురస్కరించుకొని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎం జె పి ఆశ్రమ పాఠశాలలో 70 మంది పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి ప్యాడ్ లుపెన్నులు బహుకరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుందని ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో 10వ తరగతి ఒక మైలురాయని కష్టపడి ఇష్టంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని కన్న తల్లిదండ్రులు ఎంతో ఆనందిస్తారని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సిపి సాయి చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు పరీక్ష సామాగ్రి అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం సిఐ కరుణాకర్ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఆవుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టేకుల మేడారంలో సమ్మక్క,సారలమ్మల ను దర్శించుకుని

**పట్టు వస్త్రాలు ముక్కులను సమర్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నల్లబెల్లి, జనవరి 29( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండలం టేకుల మేడారం సమ్మక్క. సారలమ్మలను దర్శించుకుని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. గురువారం టేకుల మేడారం జాతరను దర్శించుకుని మొక్కులు చెల్లించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి టేకుల మేడారం ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొట్టెం రాజ్ కుమార్, గ్రామ సర్పంచ్ పాడియా రజిత, గ్రామ కార్యదర్శి వివిధ గ్రామాల సర్పంచులు, నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎస్సై వి. గోవర్ధన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తోపాటు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, అంగన్వాడీ సిబ్బంది ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి అధికారిక లాంచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సమ్మక్క సరలమ్మలకు పట్టుచీరలను సమర్పించి, పగిడిద్దరాజు, నాగరాజులకు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, సహా వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల భక్తులు, ప్రభుత్వ అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సహకరించిన అందరికీ ట్రస్ట్ చైర్మన్ కొట్టెం రాజుకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోటగుళ్లలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య పూజలు





**గణపురం ప్రజాజ్యోతి జనవరి 28:**
ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ గురువారం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. సిపి జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సిపి జన్మదిన సందర్భంగా శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. సిపి సాయి చైతన్య జన్మదిన సందర్భంగా గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, గణపురం సిఐ కరుణాకర్ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ లు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పురపాలక ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధం

**డాక్టర్ వన్నాల వెంకట రమణ**

**వర్ధన్నపేట జనవరి 29, ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పురపాలక సంఘం రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరుపున వార్డు కౌన్సిలర్ల ఎన్నికలకు నామినేషన్ లు దాఖలు కార్యక్రమానికి బీజేపీ పార్టీ అభ్యర్థులతో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల సమరానికి బిజెపి పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు,కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, రాష్ట్ర కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమార స్వామి, మంజుల రెడ్డి, పెంబర్తి సర్పంచ్ కుమార స్వామి మరియు పోటీచేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.



# మద్ది మేడారంలో వనదేవతలకు ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక పూజలు

**నల్లబెల్లి, జనవరి 29( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారులో అత్యంత వైభవంగా జరుగుతున్న మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందడి చేశారు. గురువారం నాడు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోకలిసిఆయనఅమ్మవార్లను దర్శించుకున్నారు. గద్దెలపై కొలువుదీరిన వనదేవతలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. మొదట సమ్మక్క అమ్మవారిని, అనంతరం సారలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే కొలువై ఉన్న గోవిందరాజులు, పడిగిద్ద రాజులను కూడా దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు చీర, సారె సమర్పించి, హుండీలో కానుకలు వేశారు. దర్శనానంతరం జాతర ప్రాంగణంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఎమ్మెల్యే పరిశీలించారు. తాగునీటి సరఫరా, క్యూలైన్ల నిర్వహణపై జాతర నిర్వాహకులు, అధికారులతో చర్చించారు. దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. వనదేవతల ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై, ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నాను. భక్తుల కష్టాలను తీర్చే ఇలవేల్పులు సమ్మక్క సారలమ్మలు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, గతంలో ఎన్నడూ లేని



విధంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈ జాతర ఏర్పాట్లు చేస్తోంది,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు. ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్. నాగరాజు పల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘున. మామిండ్ల వీరయ్యపల్లి సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి. తహసిల్దార్ ముప్పు కృష్ణ. ఎస్సై వడిచర్ల గోవర్ధన్.ఏ పీ ఎం సుధాకర్. మేడపల్లి వైద్యాధికారి జ్యోతి. అన్ని శాఖల అధికారులు. నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి. జిల్లా మునీందర్. బత్తిని మహేష్. ఎర్రబెల్లి రఘుపతిరావు.మోర్తాల మనోహర్ రావు. ఇంద్రారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాటి చెట్టు మీదనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

**వరంగల్ సిటీ, జనవరి 29(ప్రజాజ్యోతి):** నగరంలోని భట్టుపల్లి కి



చెందిన తాటి గీత వృత్తి నిర్వహిస్తున్న గీత కార్మికుడు వీరగోని కుమారస్వామి(44) ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారిపడి గాయాలపాలయ్యాడు. రోజువారీ గీత పనిలో భాగంగా బుధవారం సాయంత్రం అమ్మవారిపేట శివారులో తాటిచెట్టు ఎక్కిన సమయంలో కాలుజారి కిందపడటంతో అతడి రెండు కాళ్ళు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన కార్మికుడిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడికి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమారస్వామి రెండు కాళ్ళు విరగడంతో అతడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటుంది. ప్రభుత్వం కుమారస్వామిని ఆదుకుని అతడి కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అలాగే గీత కార్మికులకు భద్రతా చర్యలు, రక్షణ పరికరాలు కల్పించాలని పలువురు గీత కార్మికులు, స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# కుస్తీ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన

### నల్లబెల్లి కేజీబీవీ విద్యార్థిని మోక్షిత

**నల్లబెల్లి, జనవరి 29( ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండల కేంద్రంలోని



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని గుమ్మడి మోక్షిత క్రీడారంగంలో సత్తా చాటింది. నిజామాబాద్ వేదికగా జరిగిన ఎస్జీఎఫ్ఐ అండర్-14 రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో మోక్షిత అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. 50 కిలోల విభాగంలో ప్రత్యర్థులపై పైచేయి సాధించి బంగారు పతకాన్ని సాధించడంతో పాటు, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది.రాష్ట్రస్థాయిలో మెరిసిన మోక్షిత, ఈ నెల 30నుండి ఫిబ్రవరి 3 వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. తన పట్టులతో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ జాతీయ స్థాయిలోనూ పతకం సాధించాలనే పట్టుదలతో మోక్షిత సిద్ధమైంది. జాతీయ స్థాయికి ఎంపికైన మోక్షితను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల సునీత, పీఈటీ సుజాత ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించడం గర్వకారణమని, మోక్షిత జాతీయ స్థాయిలో విజయం సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థినులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కు సిట్ నోటీసుల ను నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**వర్ధన్నపేట జనవరి 29, ప్రజా జ్యోతి :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్ కి సిట్ అధికారులు నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో, వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సిట్ నోటీసులను తగులబెట్టుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి పరాకాష్ట. పాలన



చేతకాక, కేవలం రాజకీయ కక్షతోనే బీఆర్ఎస్ నాయకులను వేధిస్తోంది కాంగ్రెస్ సర్కార్ అని తీవ్ర విమర్శలు చేశారు. వరిపాలన విధివిధానాలు తెలియని వారు పాలకులుగా ఉండటం రాష్ట్రానికి దురదృష్టకరం. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేయలేకే ఈ దద్దమ్మ ప్రభుత్వం డ్రామాలకు తెరలేపుతోంది. రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు ప్రజలే అడ్డుకట్ట వేస్తారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నామినేషన్ ల పర్వం

### రెండవ రోజు 32 నామినేషన్లు.

**వర్ధన్నపేట జనవరి 28, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పురపాలక సంఘ రెండవ సాధారణ ఎన్నికలు 2026 భాగంగా



2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026

PROFORMA - I

Report on filing of Nominations for Ward Members

(To be generated through Te-poll and sent every day from the date fixed for receipt of Nominations till the last date for receipt of nominations)

(i.e., from 28.01.2026 to 30.01.2026)

Date: 29/01/2026

| Sl. No. | Name of the District | Name of the ULB | Total No. of Wards | No. of Nominations filed Today: No. of Candidates | No. of Nominations filed Today: No. of Nominations Filed | AAP | BSP | BJP | CPI(M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | Recognised Parties in other States & other Registered Political Parties with TGSEC | Independents | Total Nominations filed (As on date) | Whether signed copy submitted Yes/No |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 1 | Warangal | Wardhannapet | 12 | 31 | 32 | 0 | 0 | 11 | 0 | 11 | 0 | 9 | 0 | 0 | 1 | 3 | 35 | Yes |
| Grand Total | | | 12 | 31 | 32 | 0 | 0 | 11 | 0 | 11 | 0 | 9 | 0 | 0 | 1 | 3 | 35 | Yes |

Asst. District Election Authority & Commissioner
Wardhannapet Municipality

నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ఎన్నికల అధికారులు ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం ఆయా మున్సిపల్ కేంద్రాల్లో వివిధ పార్టీల అభ్యర్థులు తమ అభ్యర్థిత్వం కోసం ప్రయత్నించారు. వర్ధన్నపేట పట్టణం మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను రెండవ రోజు గురువారం 35 నామినేషన్లు దాఖలయ్యాయి. దీనిలో బిజెపి 11, కాంగ్రెస్ 11, బిఆర్ఎస్ 9,స్వతంత్ర అభ్యర్థులు 3, ఇతరులు 1 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.

# పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీ గా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 29 ( ప్రజాజ్యోతి ) :** పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ ఆర్డీవో గోపి రామ్, ఎసిపి ఘన్‌పూర్ భీమ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన వచ్చే నెల 18 తేదీ నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్ అండ్ బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 తేదీ కల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త డబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య



నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రాత్రి 11:30 గంటల వరకు దుకాణాలు నిర్వహించుకోవచ్చని వెల్లడించారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మత పెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వాట్స్ ఆప్ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డాక్టర్ బి. విక్రమ్ కుమార్ ,తాసిల్దార్లు, జిల్లా అధికారులు ,మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

**వర్ధన్నపేట అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే నాగరాజు పాలన**

**గతంలో పాలించిన నాయకులు ప్రజా క్షేమాన్ని విస్మరించి, స్వార్ధ ప్రయోజనాలకు పరిమితమయ్యారు**

**వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట జనవరి 29, ప్రజా జ్యోతిః** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పరిపాలన సాగిస్తోందని, అదే దిశగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు న్నారని ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.బుధవారం వర్ధన్నపేటలో "గత పాలన -- నేటి పాలన" అనే అంశంపై నాయకుల వలసలపై ఆయన ప్రెస్ రిలీజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వర్ధన్నపేటను పాలించిన నాయకులు దళితులే అయినప్పటికీ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి స్వార్ధ ప్రయోజనాలకే పరిమితమయ్యారని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఒక మాజీ ఎమ్మెల్యే చరిత్ర నియోజకవర్గ ప్రజలకు పూర్తిగా తెలుసని ఆయన అన్నారు. బీఆర్ఎస్‌లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి రియల్ ఎస్టేట్ దందాలతో వ్యక్తిగత సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే హోదాను ఉపయోగించుకుని నియోజకవర్గాన్ని దోచుకున్నారని, చివరికి గుండు సూది కూడా వదలలేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఈ విషయాలను గమనించిన ప్రజలు గత ఎన్నికల్లో లక్ష మెజారిటీని దాటే విధంగా 20 వేల ఓట్ల తేడాతో ఆయనను ఓడించారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని, కానీ బీఆర్ఎస్ శ్రేణులు అనవసరంగా ఊహల పల్లకిలో విహరిస్తున్నారని అన్నారు.సీజనల్‌గా పార్టీలు మారే నేతలకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని, ఇరవై ఏళ్లుగా పార్టీ కోసం పోరాడిన వారిలా మాట్లాడటం అర్థరహితమని పేర్కొన్నారు. ఇటువంటి చిల్లర రాజకీయ చేష్టలను వర్ధన్నపేట ప్రజలు గమనిస్తున్నారని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు గల్లంతవుతాయని జోస్యం చెప్పారు.నేడు వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన విద్యావేత్త, బీసీ బిడ్డ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం నిజమైన రాజకీయ మార్పుకు నిదర్శనమని తెలిపారు. పద్ధతిగా, సిద్ధాంతంతో పార్టీలో చేరడమే రాజకీయ విలువలని అన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్, ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు, మేధావులు గమనిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, మున్సిపల్ కోర్టు, సబ్ జైల్ వంటి కీలక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కే.ఆర్. నాగరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని నరుకుడు వెంకటయ్య ధీమా వ్యక్తం చేశారు.

# చర్చి నిర్మాణ పనులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ 50,000 రూపాయలు విరాళం

**పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి జనవరి 29 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరుకవేడు గ్రామంలోస్థానిక క్రిస్టియన్ సోదరుల విన్నపం మేరకు చర్చి నిర్మాణ పనులకు ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం 50,000 రూపాయలు ఆర్థిక సహాయం(విరాళం) అందచేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ గజవెల్లి ప్రసాద్ సంకినేని ఎల్లస్వామి, చందు రాము, భాషబోయిన ఎల్లయ్య,గ్రామ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెరా విరస్వామి, మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు పార్టీ ముఖ్య నాయకులు భాషబోయిన సుధాకర్, మంగిశెట్టి రాజు, ఆకారపు దేవంద్ర చారి, మాకినేని కిట్టారావు, ఆకుల సమ్మయ్య, బండి నరసయ్య బొమ్మెరా రాజు, ఉగ యాకుబ్, ఉగ మల్లెయ్య, పండుగ రామానుజం, ఉగ సతీష్, ఉగ ఉమేష్, ఉగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంభాల తరలింపు పనులు చేపట్టండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల పురోగతిని కమిషనర్ తో కలిసి పరిశీలన**



**వరంగల్ సిటీ, జనవరి 29(ప్రజాజ్యోతి):** విద్యుత్ స్థంభాల తరలింపు పనులు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పై మిగిలి పోయిన సివిల్ పనులతో పాటు ఎలక్ట్రికల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించి, ర్యాంపు పనులను, పార్కింగ్ పనులను మేయర్ కమిషనర్ లు పరిశీలించిన అనంతరం రోడ్డు వైపు ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేలా ఎన్ పి డి ఎల్ వారితో సమన్వయం చేసుకొని తొలగింపు చేపట్టాలని మేయర్ ఎలక్ట్రికల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ మాధవి లత, డి ఈ రాగి శ్రీకాంత్, ఏ ఈ నరేష్, ఎన్ పి డి సి ఎల్ ఏఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్



**వర్ధన్నపేట జనవరి 29 ప్రజా జ్యోతి :** మున్సిపల్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి కిల్లు శివకుమార్ నాయుడు గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా జరుగుతోందా లేదా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు.నామినేషన్ల కేంద్రాలలో అభ్యర్థులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, హెల్ప్ డెస్క్‌ల పనితీరును పరిశీలించడంతో పాటు, టీ--పోల్ యాప్ ద్వారా ఎన్నికల సంబంధిత రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న విధానాన్ని కూడా అబ్జర్వర్ పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహాశీల్దార్ విజయ్, నోడల్ ఆఫీసర్ నరసింహమూర్తి తదితర స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలి

**జనసేన మండల నాయకులు జంగా మధుకర్**



**టేకుమట్ల జనవరి 29 ప్రజాజ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని గ్రామస్థాయి లో బలోపేతం చేయాలనే సంకల్పంతో పార్టీ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని టేకుమట్ల మండల జనసేన నాయకులు జంగా మధుకర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే దిశగా నిరంతరం కృషి జరుగుతోందన్నారు. జనసేన పార్టీ సెక్రటరీ శ్రీరాం తల్లూరి మార్గదర్శకత్వంలో తెలంగాణ కోఆర్డినేటర్ శంకర్ గౌడ్ నేతృత్వంలో అలాగే వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి సమన్వయంతో జిల్లా స్థాయిలో పార్టీ కార్యకలాపాలు మరింత పటిష్టంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రత్యేకంగా భూపాలపల్లి జిల్లాలో జనసేనపార్టీని ప్రజా ఉద్యమంగా ముందుకుతీసుకెళ్లడంలో జిల్లా నాయకులు జెరిపోతుల సనత్ కుమార్,ఆకుల శ్రీకాంత్,కంకణాల దేవేందర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు సమిష్టిగా ఐక్యతతో పని చేస్తున్నారని ఆయన తెలిపారు.జనసేన పార్టీ అధికారాల కోసం కాదు ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పోరాడే పార్టీ అని రైతుల సమస్యలు, యువత ఉపాధి, మహిళల భద్రత,పేదల సంక్షేమమే జనసేన పార్టీ ప్రధాన అజెండా అనే స్పష్టం చేశారు. మండలంలో ప్రతి గ్రామంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు అండగా నిలిచేలా రాబోయే రోజులలో విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.తెలంగాణలో జనసేన పార్టీ ప్రజల పార్టీగా ఎదగాలంటే ప్రతికార్యకర్తక్రమశిక్షణతో అంకిత భావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మేడారం జయహో..

## గద్దెపైకి చేరిన సమ్మక్కతల్లి

- వసం వీడి జనంలోకి వనదేవత..
- చిలుకలగుట్ట వద్ద మంత్రుల ఘన స్వాగతం
- గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించిన జిల్లా ఎస్పీ

లి జయజయధ్వానాలతో మార్మోగిన అడవి..

- నిన్న సారలమ్మ, నేడు సమ్మక్క రాక
- జనసంద్రంగా మారిన మేడారం...
- ఎత్తు బంగారం సమర్పించుకుంటున్న భక్తుల



**మేడారం ప్రజాజ్యోతి బృందం**

వనం నుంచి జనప్రవాహం దిశగా అడవి తల్లి అడుగులు వేసింది. విశ్వఅరణ్యంలో నిద్రాణమై ఉన్న విప్లవశక్తి, భక్తుల కోలాహలం మధ్య కుంకుమ భరిణి రూపంలో గద్దెపైకి వచ్చింది. గగన తలాన్ని తాకే జయజయ ధ్వానాలు ఒకవైపు..గాల్లోకి పేలిన పోలీసు తుపాకుల గౌరవ వందనం మరొకవైపు.. వెరసి మేడారం మహాజాతర పరాకాష్టకు చేరింది. కుంకుమ వర్ణమై కురిసిన సమ్మక్క తల్లి రాకతో మంచు కొండల వంటి కష్టాలు కరిగిపోతాయన్న భక్త కోటి విశ్వాసం నేడు గద్దెల సాక్షిగా సాక్షాత్కరించింది. కన్నీటి కష్టాలను తుడిచేందుకు,కన్నతల్లిలా దీవించేందుకు సారలమ్మ చెంతకు సమ్మక్క చేరిన ఈ అద్భుత ఘట్టం..యావత్ ఆసియాలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక గిరిజన ప్రతీకగా నిలిచింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన మహాకుంభ మేళా మేడారంలో పారవశ్యం వెల్లివిరిసింది. జాతరలో అత్యంత కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం. అన్యాయంపై ఎదిరించిన వీరమాత సమ్మక్క తల్లి వసం వీడి జనంలోకి వచ్చింది. గురువారం సాయంత్రం కుంకుమ భరిణె రూపంలో ఉన్న అమ్మవారిని ప్రధాన పూజారి చిలుకలగుట్టపై నుంచి తీసుకురావడంతో మేడారం జనసంద్రమైంది. భక్తుల జయజయధ్వానాలు, శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లతో అడవి మొత్తం హోరెత్తింది.

వనం వీడి జనంలోకి వచ్చింది. చిలుకలగుట్ట నుంచి వనదే వత సమ్మక్క తల్లి జనారాణ్యంలోకి అడుగుపెట్టింది. భక్తజన కోటి జయజయధ్వానాలు, డప్పు చప్పుళ్ల నడుమ అడవి తల్లి జనంలోకి వచ్చింది.. కుంకుమ భరిణె రూపంలో ఉన్న అమ్మవారిని ప్రధాన పూజారి చిలుకలగు ట్టపై నుంచి తీసుకొచ్చారు. ఈ క్రమంలో చిలుకలగుట్ట వద్దరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తదితరులు సమ్మక్క తల్లికి ఘన స్వాగతం పలికారు. గౌరవ సూచకంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గాల్లోకి కాల్పులు జరిపారు. సమ్మక్క తల్లికి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అమ్మవారు గద్దె వైపు సాగుతున్న వేళ మేడారం పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి. లక్షలాది మంది భక్తులు తమ ఆరాధ్య దైవాన్ని కళ్లారా చూసి తరించారు. సమ్మక్క తల్లి ఆగమనం వేళ పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. గిరిజన పూజారులు కుంకుమ భరిణెను పట్టుకుని కదులు తుండగా భక్తులు భక్తి పారవశ్యంతో ఊగిపోయారు. శివస త్తుల పూనకాలు, కోయ దొరల నృత్యాలతో అడవి మొత్తం హోరెత్తింది. భక్తుల రద్దీని నియంత్రించడానికి ప్రత్యేక బలగాలు రోప్ సాయంతో కష్టపడాల్సి వచ్చింది.

### వనం గద్దెపై ప్రతిష్టించి..

ఆసియాలో అతి పెద్ద జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో నిన్న రాత్రి సారలమ్మ గద్దెకు చేరగా నేడు సమ్మక్క తల్లి చిలుకల గుట్ట నుండి గద్దెల వద్దకు చేరుకుంది. అయితే సమ్మక్క రాక సందర్భంగా ముందుగా వనం (వెదురు కరళ్లను) గద్దెపై ప్రతిష్టించారు. జాతరలో వనం (వెదురు)కు విశిష్ఠత ఉంది. వనం అంటే ఆదివాసీ భాషలో అడవి అని అర్థం. ఈ వనం నుంచి తల్లులు గద్దెల పైకి వస్తారు. ఈ నేపథ్యంలో ముందుగా ఏపుగా ఎరిగిన వెదురు కర్రలను ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి సమ్మక్క గద్దె వద్దకు తీసుకు వచ్చి గద్దెపై ప్రతిష్టిస్తారు. వనం (వెదురు) తీసుకు వచ్చిన తరువాత చిలుకల గుట్ట నుండి సమ్మక్కను తీసుకొచ్చారు.

### - తరలివస్తున్న భక్తులు

సారలమ్మ ఇప్పటికే గద్దెపై కొలువుదీరి ఉంది. అలాగే పగి డిద్దరాజు, గోవిందారాజు కూడా కొలువుదీరారు. ఇప్పుడు సమ్మక్క తల్లి కూడా తోడవడంతో జాతరలో ప్రధాన ఘట్టం పూర్తయింది. ఈ అపురూప దృశ్యాన్ని చూడటానికి తెలంగా ణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్రల నుండి భక్తులు పోటెత్తారు. గద్దెలపై కొలువు దీరిన తల్లులకు భక్తులుఎత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కుల చెల్లించుకుంటు న్నారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల దర్శనం కోసం గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు తాగునీరు, ఇతర సౌకర్యాలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం కేంద్ర మంత్రులు జువల్ ఓరం, జి కిషన్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు,రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు తదితరులు వనదేవతలను దర్శించుకున్నారు. శుక్రవారం సమ్మక్క- సారలమ్మలు ఇద్దరూ గద్దెలపై ఉండి భక్తులకు దర్శనమిస్తారు. భక్తులతో మేడారం ప్రాంగణం కిక్కిరిసిపోయింది. గిరిజన సంస్కృతికి అద్దం పట్టే ఈ వేడుకను చూడటానికి విదేశాల నుండి కూడా పర్యాటకులు తరలి వస్తున్నారు. తల్లులు తిరిగి వనప్రవేశం చేసేవరకు ఈ భక్తి ప్రవాహం కొనసాగుతూనే ఉంటుంది. శనివారం సాయంత్రం వనదేవతలు మళ్లీ అడవిలోకి వెళ్లే ప్రవేశంతో ఈ మహాజాతర ముగుస్తుంది.











